# భారత్-శ్రీ లంక జాలర్ల సమస్యలపై అంతర్గత వాటాదారుల సమావేశము

జులై 29, 2016

ఈ రోజు మధ్యాహ్నం (జులై 29, 2016) విదేశాంగ మంత్రి భారత్ మరియు శ్రీ లంక జాలర్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం కొరకు ముందు దారి చర్చించేందుకు జరిగిన ఒక అంతర్గత వాటాదారుల సమావేశానికి అధ్యక్షత వహించారు. వ్యవసాయం మరియు రైతుల సంక్షేమం/ఫిషెరీస్ మంత్రి ఈ సమావేశానికి సహాధ్యక్షత వహించారు. ట్రాన్స్పోర్ట్, హైవేస్ మరియు షిప్పింగ్ ల రాజ్య మంత్రి, శ్రీ రాధా కృష్ణన్ కూడా ఈ సమావేశములో పాల్గొన్నారు.

సమావేశములో తమిళ్ నాడు, పుదుచ్చేరి, ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక, కేరళ, ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు మరియు తమిళనాడు జాలర్ల సంఘం నుండి 13 మంది ప్రతినిధులు, పుదుచ్చేరి జాలర్ల సంఘం నుండి 5గురు ప్రతినిధులే కాక, కోస్ట్ గార్డ్ అధికారులు, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్/డిపార్ట్మెంట్ ఆఫ్ యానిమల్ హస్బండ్రీ/డైరీయింగ్ & ఫిషెరీస్, గృహ మంత్రాలయం, రక్షణ మంత్రాలయం, విదేశాంగ శాఖ, ఇండియన్ నావి మరియు PMO నుండి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చర్చల కొరకు ఆగష్టు లో భారత్ రావాల్సిందిగా శ్రీ లంక ఫిషెరీస్ మరియు జలచర వనరుల అభివృద్ధి మంత్రి కి ఇచ్చిన ఆహ్వానం నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. ఫిబ్రవరి 5, 2016 న జరిగిన 9 వ భారత్- శ్రీ లంక జాయింట్ కమిషన్ సమావేశము శ్రీ లంక ఫిషెరీస్ మరియు జలచర వనరుల అభివృద్ధి మంత్రి భారత్ పర్యటనలో జాలర్ల సమస్యకు ఒక శాశ్వత పరిష్కారం వెతకాలని అంగీకరించింది.

జులై 25-26, 2016 న 77 మంది భారత జాలర్ల విడుదల మరియు జులై 27, 2016 న వారిని భారత్ కు వెనక్కి పంపుట, ఈ సమావేశానికి తక్షణ నేపథ్యాన్ని అందించింది.

భారత వాటాదారుల మధ్య చర్చలు, భారత జాలర్ల జీవనోపాధి అంశం మరియు స్థిరమైన చేపలు పట్టే ఆచరణల ప్రవేశం వంటి అంశాలతో పాటు, ధ్యాస పెట్టవలసిన అనేక అంశాలపై దృష్టి పెట్టాయి.

ఈ సమస్యల త్వరిత పరిష్కారం ముఖ్యం అన్న విదేశాంగ మంత్రి తో అందరూ వాటాదారులు ఏకీభవించారు. విదేశాంగ మంత్రి ప్రతిపాదించిన అనేక చర్యలు ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి జరుగుతున్న కృషికి సహాయపడతాయని ఏకాభిప్రాయం వచ్చింది. భారత జాలర్ల జీవనోపాధి అవసరాలను తీర్చేందుకు ఇచ్చిన స్పష్టమైన సలహాలపై మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్/డిపార్ట్మెంట్ ఆఫ్ యానిమల్ హస్బండ్రీ/డైరీయింగ్ & ఫిషరీస్ చర్యలు తీసుకుంటుందని అంగీకరించబడింది. ఇరువైపుల జాలర్లు భద్రమైన, రక్షణతో కూడిన మరియు ఓ స్థిరమైన పద్ధతిలో తమ జీవనోపాధిని పొందేందుకు అవసరమైన ఆచరణాత్మక మరియు వాస్తవాలతో కూడిన పరిష్కారాలు తేవాలని అందరు వాటాదారుల మధ్య అంగీకారం ఏర్పడింది.

న్యూ ఢిల్లీ
జులై 29, 2016